18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
శుక్రవారం 21 ఫిబ్రవరి 2025 పేజీలు 8

# నిస్సంకోచంగా సమాచారమివ్వొచ్చు



## పారిశ్రామిక యూనిట్లకు చేయూతనందించేందుకే సర్వే

### జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా కొనసాగుతున్న ఎంఎస్ఎంఈల పరిశీలన

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

నందిగామ, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ : సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పారిశ్రామిక యూనిట్ల (ఎంఎస్ఎంఈ) ప్రస్తుత స్థితిగతులను తెలుసుకొని.. సమాచారాన్ని విశ్లేషించి, అవసరమైన చేయూత నందించేందుకు సర్వే చేయడం జరుగుతోందని, యూనిట్ల యజ మానులు ప్రభుత్వ సిబ్బందికి నిస్సంకోచంగా సమాచారం ఇవ్వొచ్చని 2



### ఏఎంసీ పీఠంపై

# కమ్మ నేతల కన్ను

- ఎస్సీ మహిళకు రిజర్వ్ అయిన స్థానం మార్పు కోసం నేతల ఆరాటం
- నేతలకు అనుకూలంగా జీవో మార్చే ప్లాన్
- ఏఎంసీ పీఠంపై మౌనం వహించిన ఎమ్మెల్యే తీరుపై పలు అనుమానాలు
- ఎమ్మెల్యే సైలెంట్...మాజీ ఎమ్మెల్యే వైలెంట్‌తో జనసేన ఖాతాలో చైర్మన్ పీఠం

(జగ్గయ్యపేట, ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్) నియోజకవర్గంలో జగ్గయ్యపేట వత్సవాయి పెనుగంచిప్రోలు నందిగామ మండలంలోని ఏటిపట్టు గ్రామాలు మొత్తం కలిపి సుమారు 72 గ్రామాలున్నాయి. ఈ నియోజకవర్గంలో అత్యధికంగా కమ్మ సామాజిక వర్గం 2

### కూటమి ఏర్పడకపోతే ఏపీ మరో బీహార్ కంటే

# ఘోరంగా మారేది



### వెంటిలేటర్ పైకి చేరిన రాష్ట్రానికి కూటమి ప్రభుత్వం ఊపిరి పోసింది

### రాష్ట్ర మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్

### స్వచ్ఛందంగా ఎమ్మెల్యే కార్యాలయానికి వచ్చి ఆలపాటికి మద్దతు తెలిపిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు

అవనిగడ్డ, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడకపోతే ఏపీ మరో బీహార్ కంటే ఘోరంగా మారేదని రాష్ట్ర మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. గురువారం సాయంత్రం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మిగతా 2లో

# డీసిల్టింగ్ నిరంతరం జరుగుతుండాలి

### వర్షాకాలంలో రోడ్లపైన నీటి నిల్వలు తలెత్తకుండా ఉంటాయి

### వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర

వివరాలు 7లో...

### ప్రతి ఇల్లు సోలార్ రూఫ్ టాప్‌తో..

# వెలుగుల హరివిల్లు కావాలి

- విద్యుత్ చార్జీలు చెల్లింపుల భారం తగ్గించాలన్నదే లక్ష్యం..
- పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



డీఆర్ఓ కె చంద్రశేఖర రావు

వివరాలు 2లో

# ట్రాఫిక్ క్రమశిక్షణ.. నగర క్రమశిక్షణకు ప్రతీక

- రోడ్డు ప్రమాదాల నివారణకు 100 శాతం సమన్వయంతో కృషిచేయాలి
- స్వచ్ఛంద సంస్థలనూ కీలక భాగస్వాములను చేయాలి
- 139 బ్లాక్ స్పాట్స్‌పై ప్రత్యేకంగా దృష్టిసారించాలి
- ఫుట్‌ఓవర్ బ్రిడ్జ్, అండర్‌పాస్‌లపై ప్రతిపాదనలు రూపొందించాలి
- ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులపైనా దృష్టిపెట్టాలి
- డీఆర్‌సీసీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు



ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ : రాజధాని ప్రాంతానికి ముఖద్వారమైన విజయవాడను ట్రాఫిక్ పరంగా క్రమశిక్షణతో కూడిన నగరంగా తీర్చిదిద్దడంలో సమన్వయ శాఖల అధికారులు కృషిచేయాలని, ట్రాఫిక్ క్రమశిక్షణ.. నగర క్రమశిక్షణకు ప్రతీక అని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు అన్నారు. గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగిన రహదారి భద్రత కమిటీ (డీఆర్‌ఎస్‌సీ) సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు.. వివిధ శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల స్థితిగతులు, బ్లాక్ స్పాట్‌ల వద్ద తీసుకున్న చర్యలు, రహదారి భద్రత ఉల్లంఘనలపై చర్యలు, హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్ స్కీమ్-2022, ఐ-రాడ్ మిగతా 2లో...



# జైలుకు వెళ్లేందుకు సిగ్గు లేదా..?

### ఏమి ఘనకార్యం చేశారని పరామర్శ ?

### మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై వర్ల రామయ్య ఆగ్రహం

పామర్రు ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్: ఒక సంఘ విద్రోహశక్తిని పరామర్శించడానికి జైలుకి వచ్చిన మాజీ ముఖ్యమంత్రికి సిగ్గు ఉండాలని, ఏమి ఘనకార్యం 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## నిస్సంకోచంగా సమాచారమివ్వొచ్చు



ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ గురువారం నందిగామలో ఎంఎస్ఎంఈ సర్వే పరిశీలన కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఎంఎస్ఎంఈ (ఉద్యమ్) సర్వే యాప్‌లో సమాచారాన్ని పొందుపరిచే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎంఎస్ఎంఈ సర్వేను విస్తృత స్థాయిలో చేపట్టడం జరుగుతోందని, ఆరోగ్యకర పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థను పెంపొందించే లక్ష్యంతో ఈ సర్వేను చేపట్టడం జరిగిందన్నారు. పారిశ్రామిక యూనిట్‌కు ఏదైనా రుణ సహాయం అవసరమా? నైపుణ్యాభివృద్ధితో పాటు మార్కెటింగ్ అవసరాలు ఏమైనా ఉన్నాయా? ఇలా ఆయా యూనిట్లకు అవసరమైన చేయూతనందించేందుకు సర్వేను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఎంఎస్ఎంఈ యూనిట్లలో సాంకేతిక వినియోగం, నిర్వహణ నైపుణ్యాల్లో లోపాలను గుర్తించి, సరిదిద్దేందుకు కూడా సర్వే ఫలితాలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఎవరికైనా ఏవైనా సందేహాలుంటే తమ పరిధిలోని గ్రామ, వార్డు సచివాలయాన్ని సంప్రదించి, నివృత్తి చేసుకోవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఎంఎస్ఎంఈ యూనిట్ల 100 శాతం వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తికి క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది కృషిచేస్తున్నారని పేర్కొన్నారు.

## జైలుకు వెళ్లేందుకు సిగ్గు లేదా..?

చేశారని పరామర్శించడానికి వచ్చారని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య ప్రశ్నించారు. పామర్రులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పరామర్శకు వచ్చిన జగన్మోహన్ రెడ్డి తనకు సెక్యూరిటీ ఇవ్వలేదంటూ ఆరోపణ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అంతేగాక పోలీసులను బట్టలు ఊడదీస్తానని బహిరంగంగా వ్యాఖ్యానించడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని పేర్కొన్నారు. తాను కూడా ఒక మాజీ పోలీసు అధికారినని, పోలీసులను ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మరోసారి ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే చట్టపరంగా తగు చర్యలు చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రికి జడ్ క్యాటగిరి భద్రత ఎక్కడా ఉండదనే విషయం ఆయనకు తెలియకపోవడం విచారకరమన్నారు. ఆయన ప్రభుత్వం ఉన్న ఐదేళ్ల కాలంలో రైతులకు ఏమి చేశారని రైతులను పరామర్శించడానికి మిర్చి యార్డుకు వెళ్లారని ప్రశ్నించారు. మిర్చి యార్డ్ బోర్డు పరిపాలన అంతా వైసిపి చేతుల్లోనే ఉందని, ఆయన రైతులను పరామర్శించడానికి వచ్చారా లేక రైతుల దగ్గర ఉన్న మిరపకాయల టిక్కీలు కొట్టేయడానికి వెళ్లారా అని ప్రశ్నించారు. పదవి పోయినా మీ బుద్ధి మాత్రం పోలేదని ఎద్దేవా చేశారు. కుక్క తోక వంకర లాగా మిమ్మల్ని పదవుల నుంచి పీకేసి జనాలు ఛీ కొట్టినా సరే మీ దొంగబుద్ధులు పోనివ్వకపోలేదని హేళన చేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నీలాయపాలెం విజయ్ కుమార్, గొట్టిపాటి లక్ష్మీదాసు, జనసేన పామర్రు ఇన్చార్జి తాడిశెట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇల్లు సోలార్ రూఫ్ టాప్‌తో వెలుగుల హరివిల్లు కావాలి..

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** విద్యుత్ బిల్లుల చెల్లింపుల భారం తగ్గించేందుకు అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్ పథకంపై అవగాహన కలిగి ఉండి సోలార్ ప్యానెల్ కనెక్షన్‌ల కొరకు లబ్దిదారులను ప్రోత్సహిం చాలని జిల్లా రెవెన్యూ అధికారి కే.చంద్రశేఖరరావు ఉద్యోగులకు పిలుపు నిచ్చారు.ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకం పై ముందుగా ఉద్యోగులకు అవగాహన కల్పించి లబ్దిదారులను ప్రోత్సహించడంలో భాగంగా గురువారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో పశుసంవర్ధక, సహకార, దేవాదాయ, తదితర శాఖల ఉద్యోగులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డిఆర్ఓ చంద్రశేఖర రావు మాట్లాడుతూ ప్రజలకు విద్యుత్ చెల్లింపుల భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్య ఘర్ ఉచిత బిజిలి యోజన పథకాన్ని అమలు చేస్తుందన్నారు. బ్యాంకు నుండి రుణం పొందిన లబ్దిదారులు సూర్యఘర్ పథకం ద్వారా ఉచితంగా విద్యుత్‌ను వినియోగించుకుని ప్రతి నెల సాదరణ విద్యుత్ బిల్లు చెల్లించడం ద్వారా ఆదా అయ్యే సొమ్మును బ్యాంక్ రుణం కింద చెల్లిస్తే రుణం తీరుతుం దన్నారు. ఇంటి కప్పుపై ప్రభుత్వ రాయితీతో పాటు అతి తక్కువ ఖర్చుతో సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకొని ఉచితంగా విద్యుత్‌ను వినియోగించు కుని కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సూర్యఘర్ పథకం కింద రుణం కొరకు దరఖాస్తు చేసుకుంటే కాలయాపన చేయకుండా స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తక్షణమే రుణాలను మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించామన్నారు. స్వయం సహాయక సంఘ మహిళలు కూడా పెద్దఎత్తున రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారన్నారు. సౌర శక్తి విద్యుత్‌ను వినియోగించుకోవడం ద్వారా కాలుష్య రహితపర్యావరణ హిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని డిఆర్ ఓ కె.చంద్రశేఖర రావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి సాయిబాబు, కలెక్టరేట్ ఏవో సిహెచ్. వి. ఆంజనేయ ప్రసాద్, ఉద్యోగులు ఉన్నారు.

# ఏఎంసీ పీఠంపై కమ్మ నేతల కన్ను

(మొదటిపేజీ తరువాయి)

ఓట్లు ఉండటం వారితో సమానంగా ఎస్సీల ఓట్ బ్యాంకు కూడా ఉండటంతో రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ప్రకారం జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ పదవి ఎస్సీ మహిళకు రిజర్వ్ అయిన విషయం విదితమే. దీంతో జగ్గయ్యపేట ఏఎంసీ పీఠం ఎస్సీ మహిళకు రిజర్వ్ కావడంతో కమ్మ నేతలు జీర్ణించుకోలేకపోవడం తమ సామాజిక వర్గానికే ఏఎంసీ పీఠం దక్కాలని అక్కసుతో ఎంపీ సహాయంతో జీవోను సైతం మార్చే దిశగా విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. తమ సామాజిక వర్గానికి ఏఎంసీ పీఠం దక్కకపోతే తమ మండల పార్టీ అధ్యక్ష పదవులకు రాజీనామా చేస్తామని ఎమ్మెల్యేపై ఒత్తిడి తీసుకు వస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీనిపై స్థానిక శాసనసభ్యులు మౌనంగా ఉండడంతో పలు అనుమానాలకు దారితీస్తుంది. అదే జరిగితే తెలుగుదేశం పార్టీపై దళిత వర్గానికి ఉన్న విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉందని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. దీనివలన త్వరలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పై ప్రభావం చూపే ప్రమాదం ఉందని పలువురు భావిస్తున్నారు. ఇప్పటికైనా అధిష్టానం పునరాలోచించి ఇటువంటి జీవోలు మార్పులు ప్రక్రియను విరమించుకోవాలని, గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచిన దళితులకే ఏఎంసీ పీఠాన్ని కట్ట పెట్టాలని దళిత నాయకులు కోరుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మౌనం వీడి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని, ఇరువర్గాల నేతలతో చర్చలు జరిపి సమస్యను కొలిక్కి తీసుకురావాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు టిడిపిలో ఉన్న మరి కొంతమంది మాజీ ప్రజాప్రతినిధులతో మంతనాలు జరిపి తన అనుచర వర్గానికి ఏఎంసీ పీఠం దక్కేలా చర్యలు జరుపుతున్నట్లు ప్రజలు బహిరంగానే చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే సైలెంట్‌గా ఉండి తన అభ్యర్థిని ప్రకటించకపోవడంతో జనసేత తన వైలెంట్‌తో ఏఎంసీ పీఠాన్ని దక్కించుకునే అవకాశాలు ఉన్నాయని మరి కొంత మంది భావిస్తున్నారు.



PROCEEDINGS OF THE DISTRICT COLLECTOR, NTR DISTRICT
Present:- Sri Dr.G.LAKSHMISHA, I.A.S.,

Proc.No. DATMO/VJA/157/B/2024. Dt. 18.12.2024.

Sub:- Agrl.Mktg.Dept., - AMCs in NTR District – Rule of Reservation to the nominated post of Chairman to the AMCs – Finalisation of Reservations - Orders issued – Regarding.

Ref.:- 1.G.O.No.77 of BC Welfare (P) Department, Dt.27.09.2019.
2.Govt. Memo No.AGC01-MKTG/283/2024-Mktg.I, Dt.06.12.2024 of Agrl. And Co-operation (MKTG-I) Dept.
3.Endt.No. AGC05-11/106/2024,Dt.09.12.2024 of the Director of Agrl. Marketing, Govt. of A.P., Guntur.
4. Notefile approval Dt.18.12.2024 of the District Collector & Magistrate, NTR District, Vijayawada.

***

ORDER:

Under the circumstances explained vide references cited, the District Collector & Magistrate, NTR District hereby fixed the roster Points for the post of Chairman of Agricultural Market Committees in NTR District as shown below:

| S.No. | Name of the AMC | Name of the Constituency | Reservation Earmarked |
|---|---|---|---|
| 1 | Vijayawada | Mylavaram, Vijayawada West, Vijayawada Central & Vijayawada East | OC (G) |
| 2 | Mylavaram | Mylavaram | BC (W) |
| 3 | Tiruvuru | Tiruvuru | OC (W) |
| 4 | Nandigama | Nandigama | BC (G) |
| 5 | Kanchikacherla | Nandigama | OC (G) |
| 6 | Jaggaiahpeta | Jaggaiahpeta | SC (W) |

Collector & District Magistrate,
NTR District.

To
All Secretaries of AMCs NTR District.
Copy Submitted to the Director of Agri.Marketing, Govt. of A.P., Guntur for favour of kind information.
Copy to the Regl. Joint Director of Marketing, Vijayawada for information.
Copy the Regl.Deputy Director of Marketing, Vijayawada for information.
Copy to the District Agri Trade & Marketing Officer, Vijayawada for necessary action.

# కూటమి ఏర్పడకపోతే ఏపీ మరో బీహార్ కంటే ఘోరంగా మారేది

(మొదటిపేజీ తరువాయి)

ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పరిపాలనలో వెంటిలేటర్ పైకి చేరిన రాష్ట్రానికి కూటమి ప్రభుత్వం ఊపిరి పోసిందన్నారు. ఐదేళ్లలో ఒక్క రోడ్డు కూడా అభివృద్ధి చేయకుండా, యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా, యువతను డ్రగ్స్, గంజాయి వైపు మళ్ళించారన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ హామీలు విస్మరించి అన్ని వ్యవస్థను సర్వనాశనం చేసి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలో నెట్టిన వైసీపీ ఐదేళ్ల పరిపాలనతో తీవ్రంగా దెబ్బతిన్న రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం మళ్ళీ గాడిలో పెడుతోందన్నారు. ఆర్థిక సంక్షోభంలోనూ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ విదేశీ పెట్టుబడి సాధిస్తూ, యువతకు విస్తృత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషిని క్షుణ్ణంగా పరిశీలించిన విద్యావంతులు పట్టభద్రులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రైవేటు ఉపాధ్యాయులు, ఉద్యోగులు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాదుకు ఘన విజయం చేకూర్చేందుకు సిద్ధం అని ప్రకటిస్తున్నారని తెలిపారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఉద్యమిస్తే అరెస్టులు, సకాలంలో అందని జీతాలు, అనేక యాప్స్ వేధింపులు, నాడు-నేడుతో రంగులు వేసినా విలీనం పేరుతో మూత వేసిన అనేక పాఠశాలలు, ప్రశ్నిస్తే వేధింపులతో వైసీపీ పరిపాలనలో విసిగి వేసారిన ఉపాధ్యాయులు సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం కోరుకున్నారని, ఇప్పుడు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ అనేక ఉపాధ్యాయ సంఘాలవారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఐటీతో గ్రామీణ యువతకు విస్తృత ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కల్పించిన చంద్రబాబు ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ అని ఎన్నికల ముందు చెప్పిన విధంగా ఆరు లక్షల కోట్ల పెట్టుబడులతో ఐదు లక్షల ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు ఇస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం రాష్ట్ర ప్రగతి, పెట్టుబడుల సాధన, సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తుంటే, మానవ వనరుల అభివృద్ధి, పెట్టుబడుల సాధన, విద్యారంగ బలోపేతానికి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అవనిగడ్డ ఎమ్మెల్యే కార్యాలయానికి తరలివచ్చి మంత్రి సుభాష్‌ను, ఎమ్మెల్యే బుద్ధప్రసాదును కలిసి కూటమి అభ్యర్థి ఆలపాటికు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

# ట్రాఫిక్ క్రమశిక్షణ.. నగర క్రమశిక్షణకు ప్రతీక

(మొదటిపేజీ తరువాయి)

అమలు, రహదారి భద్రత అవగాహన కార్యక్రమాలు తదితరాలపై చర్చించారు. గత సమావేశంలో తీర్మానించిన అంశాలకు సంబంధించి తీసుకున్న చర్యలను సమీక్షించారు. ట్రాఫిక్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుకల్పించే అస్త్రం (యాక్షనబుల్ ఇంటెలిజెన్స్ ఫర్ సస్టైనబుల్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్) యాప్‌పైనా కమిటీలో చర్చించారు. 2024లో జిల్లాలో మొత్తం 1,343 రహదారి ప్రమాదాలు జరగ్గా.. 431 మరణాలు నమోదయ్యాయని అధికారులు వివరించారు. ఈ మరణాల్లో జాతీయ రహదారులపై ప్రమాదాల వల్ల 212, రాష్ట్ర హైవేలపై ప్రమాదాల వల్ల 79, ఇతర రహదారులపై ప్రమాదాల వల్ల 140 సంభవించాయని వివరించారు.

సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ రవాణా, పోలీస్, ట్రాఫిక్, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, విజయవాడ నగరపాలక సంస్థ తదితర శాఖల అధికారులతో పాటు డీఆర్‌సీసీ ఇతర భాగస్వామ్య పక్షాలు పటిష్ట సమన్వయంతో పనిచేసి రహదారి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరముందన్నారు. స్వచ్ఛంధ సంస్థల అధ్యయన నివేదికలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి రహదారి ప్రమాదాలు జరక్కుండా పటిష్ట కార్యాచరణ అవసరమన్నారు. ఎన్‌హెచ్-16పై 17 బ్లాక్‌స్పాట్‌లు, ఎన్‌హెచ్-30పై 17, ఎన్‌హెచ్-65పై 49, ఎస్‌హెచ్-192పై 1, ఎస్‌హెచ్-236పై 3, ఎస్‌హెచ్-32పై 3, ఇతర రహదారులపై 49 మొత్తం 139 హాట్‌స్పాట్‌లను గుర్తించినందున, ఆయా ప్రాంతాల్లో ఒక్క ప్రమాదమూ జరక్కుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రాంతాల్లో నిర్వహించిన సంయుక్త తనిఖీల్లో వెలుగుచూసిన అంశాలపై దృష్టిపెట్టి ముమ్మందు ప్రమాదాలు జరక్కుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అవసరం మేరకు స్పీడ్ బ్రేకర్లు, సైన్ బోర్డులు, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ లిమిట్ బోర్డులు వంటి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, ఫుట్ఓవర్ బ్రిడ్జ్, అండర్‌పాస్‌లపై ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులపైనా దృష్టిపెట్టాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. ప్రతినెలా తప్పనిసరిగా రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

**ట్రాఫిక్ డేటాను సమగ్రంగా విశ్లేషిస్తున్నాం: సీపీ ఎస్‌వీ రాజశేఖర బాబు**

జిల్లాలో ముఖ్యంగా విజయవాడలో ట్రాఫిక్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు రియల్‌టైమ్ డేటాను విశ్లేషిస్తున్నామని.. ఆ ఫలితాల ఆధారంగా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు తెలిపారు. రహదారి ప్రమాదాలు, మరణాలను గణనీయంగా తగ్గించేందుకు సమష్టిగా కృషిచేస్తున్నామన్నారు. బెంజ్ సర్కిల్ వద్ద అనలిటిక్స్‌ను విశ్లేషించగా.. 84 శాతం మంది హెల్మెట్‌ను ధరించినట్లు వెల్లడైందని.. ఇదే స్ఫూర్తితో సురక్షిత ప్రయాణం దిశగా అడుగులేద్దామన్నారు. పబ్లిక్ సేఫ్టీ ప్రధానంగా ప్రతి చర్యా చేపడుతున్నట్లు తెలిపారు. పాదచారులు కూడా ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని.. ఈ నేపథ్యంలో ఇష్టానుసారం రోడ్డు క్రాస్ చేయకుండా వారు సురక్షితంగా రహదారి దాటేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. దశలవారీగా ఒక్కో సమస్యను పరిష్కరిస్తున్నామని.. ట్రాఫిక్ పరిస్థితుల అధ్యయనానికి డ్రోన్లను కూడా ఉపయోగిస్తున్నట్లు వివరించారు. ఏ రూట్‌లో వెళ్తే ఏ ప్రాంతాలు వస్తాయనే విషయం స్పష్టంగా అర్థమయ్యేలా సూచికలు ఏర్పాటుచేస్తున్నామన్నారు. రహదారుల వెంబడి ఉన్న స్థలాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రమాదాల కట్టడికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సిస్టమాటిక్ పార్కింగ్‌పైనా ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు సీపీ రాజశేఖరబాబు వెల్లడించారు. సమావేశంలో డీసీపీలు గౌతమిశాలి, కేవీఎం మహేశ్వరరాజు, కేజీవీ సరిత, ఎం.కృష్ణమూర్తి నాయుడు, డీటీసీ ఎ.మోహన్, ఆర్ అండ్ బీ ఎస్ఈ టి.సత్యనారాయణ తదితరులతో పాటు వీఎంసీ, పోలీస్, ట్రాఫిక్, రవాణా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికలలో ఆలపాటిని అత్యంత మెజారిటీతో గెలిపిద్దాం



ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:** చందర్లపాడు గ్రామంలో గురువారం కూటమి నేతలు, లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం (బోసు)లతో కలిసి జిల్లా పరిషత్ హై స్కూల్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముప్పాళ్ళ జిల్లా పరిషత్ హై స్కూల్‌ను సందర్శించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి తమ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలంటూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తమైనది అధికారం చేపట్టిన 8 నెలల కాలంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ప్రత్యేకమైన ధన్యవాదములు. అభివృద్ధి జరగాలన్న సంక్షేమ ఫలాలు సామాన్య ప్రజానీకానికి అందాలన్నా కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం. ఈనెల 27వ తారీఖున జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ అమూల్యమైన ఓటును 1వ ప్రాధాన్యత ఓటుగా వేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్ 2025 సెషన్ 1 ఫలితాల్లో అన్అకాడమీ విద్యార్థుల ప్రతిభ



**విజయవాడ, మేజర్ న్యూస్ :** వివిధ ఐఐటీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి గాను నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (జేఈఈ) మెయిన్ 2025 సెషన్ 1 ఫలితాల్లో భారత దేశపు ప్రముఖ ఎడ్ టెక్ సంస్థ అన్అకాడమీ విద్యార్థులు ప్రతిభ చాటారు. అన్అకాడమీ కి చెందిన 920 కి పైగా విద్యార్థులు 99 పర్సంటైల్ కంటే ఎక్కువ సాధించారు. ఆన్ లైన్, ఆఫ్ లైన్ విద్య అనుసంధానం తో కూడిన హైబ్రిడ్ లెర్నింగ్ విధానం ప్రభావం చూపిందని ఈ సందర్భంగా అన్అకాడమీ ప్రతినిధి సుమిత్ జైన్ అన్నారు. జేఈఈ లో తమ అకాడమీ విద్యార్థులు మరోసారి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారన్నారు. ఈ ఫలితాలు తమ అధ్యాపకుల అంకితభావాన్ని, స్టడీ మెటీరియల్ బలాన్ని, మా హైబ్రిడ్ బోధనా విధాన ప్రభావాన్ని తెలియచెప్పున్నాయన్నారు. ఇది ఆరంభం మాత్రమే అని, తమ విద్యార్థులు జేఈఈ, నీట్, ఇతర పోటీ పరీక్షలలో మంచి ప్రతిభతో రాణిస్తున్నారని చెప్పారు. టాప్ స్కోర్ సాధించిన వాళ్లలో సౌరవ్ 100 పర్సంటైల్, ఉజ్వల్ కేసరి(99.999 పర్సంటైల్), సముద్ర సర్కార్, (99.992 పర్సంటైల్), శ్రీజన్ అగర్వాల్ (99.98 పర్సంటైల్), యశ్ కుమార్ (99.98 పర్సంటైల్) సాధించారు అని అనేక మంది ఇతర విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారని అన్నారు. విజయవాడ సెంటర్ నుంచి 99.49 పర్సంటైల్ పైన మధుసూదన్ రెడ్డి(99.86 పర్సంటైల్), నిఖిల్ రెడ్డి(99.74 పర్సంటైల్), జ్యోతిష్ కుమార్ (99.71 పర్సంటైల్), అపరాజిత దాస్ (99.49 పర్సంటైల్) నలుగురు విద్యార్థులు తమ సత్తా చాటారన్నారు. విశాఖ నగరంలోని అన్ అకాడమీ సెంటర్ మొదటి బ్యాచ్ విద్యార్థులు తో పాటు గుంటూరు కాకినాడలో నూతనంగా ప్రారంభించిన సెంటర్ విద్యార్థులు కూడా మంచి ప్రతిభతో రాణిస్తున్నారని చెప్పారు.

## పగిలిన మంచినీటి పైపులకు వెంటనే మరమ్మత్తులు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పులిగడ్డ పంచాయతీలో మంచి నీటి పైపులు పగిలిపోయి నీటి సరఫరాకు అంతరాయం కలగడంతో గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకున్న సర్పంచ్ హుటా హుటిన పైపులైన్లకు మరమ్మతులు నిర్వహించి తాగునీటి సరఫరా పునరుద్ధరించారు. బుధవారం సాయంత్రం మండల పరిధిలోని పులిగడ్డ పంచాయతీలో రేగులంక పాతకోటకు వెళ్లే మంచినీటి పైపులైను వాటర్ ట్యాంక్ సమీపంలోనే పగిలిపోయి నీటికి అంతరాయం ఏర్పడడంతో రాత్రికి రాత్రే సర్పంచ్ విజయభాస్కర్ అక్కడే ఉండి నూతన సామాన్లతో పనులు పూర్తిచేసి వేసవిలో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా సరఫరా చేయడంతో గ్రామస్తులు సర్పంచ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నూతన వధూవరులకు ఆశీర్వదించిన ఎమెల్యే



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నూతన వధూవరులకు శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ ఆశీస్సులు అందజేశారు. గురువారం తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో నియోజకవర్గ కూటమి నాయకులు అన్నపు రెడ్డి వెంకటస్వామి ఆహ్వానం మేరకు రేపల్లె నాగ బసవ కుటుంబరావు విజయలక్ష్మి దంపతుల కుమారుడు పనీంద్ర మౌనిక దంపతుల వివాహ రిసెప్షన్ వేడుకల్లో భాగంగా మండలిబుద్ధ ప్రసాద్ విచ్చేసి నూతన వధూవరులకు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అశ్వరావు పాలెం మాజీ సర్పంచ్ రేపల్లె రాఘవయ్య లతోపాటు పలువురు పాల్గొన్నారు.



## స్మశాన వాటికను శుభ్రపరచిన సర్పంచ్ సురేష్

**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని కోడూరు గ్రామ సర్పంచ్ టి సురేష్ ఆ గ్రామపంచాయతీ లో ఉన్న స్మశాన వాటికలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. గత రెండు రోజుల నుండి సర్పంచ్ స్వయంగా స్మశాన వాటికలోకి వెళ్లి అక్కడ ఉన్న చెత్త చెదారాన్ని శుభ్రం చేసి పరిసరాల పరిశుభ్రత పాటించారు. సర్పంచ్ అనే భావన లేకుండా ఒక సామాన్యుడిలా మొక్కలు తొలగించి గ్రామ ప్రజలకు ఆదర్శవంతంగా నిలిచారు. స్మశాన వాటికలో పెరిగిన పిచ్చి మొక్కల వల్ల మృతదేహాలను ఖననం చేయటానికి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని స్వయంగా అక్కడికి వెళ్లి ప్రజలు ఇబ్బందులు పడకుండా శుభ్రం చేశారు. స్మశాన వాటికను శుభ్రం చేయటం వల్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సర్పంచ్ వల్ల గ్రామానికి ఎంతో మేలు జరుగుతుందని స్థానికులు చెబుతున్నారు.

## సుబ్బారావు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాస్



**పామర్రు ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పామర్రు మండలం పార్టీ అధ్యక్షులు చింతలపాటి సుబ్బారావును మాజీ ఎమ్మెల్యే డి వై దాసు గురువారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా దాసు కోరారు. ఈ కార్యక్రమంలో డివై దాస్‌తో పాటు జొన్నలగడ్డ కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాటి గెలుపు కోసం ఆరేపల్లి ప్రచారం



**ఆగిరిపల్లి, మేజర్ న్యూస్:** మండల పరిధి లోని తోటపల్లి గ్రామం లో గురువారం ఓటర్ల ఇంటి ఇంటికి తిరికి ఎన్నికలల్లో పట్ట భద్రులు కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ఓట్లు వేసి గెలిపించాలని నూజివీడు నియోజకవర్గం టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ ఆరేపల్లి శ్రీనివాసరావు పట్టభద్రులను కలసి అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ మొదటి ప్రాధాన్యత ఓటును ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ కూటమి ఎమ్మె ల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాదుకు ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## కర్ణాటకలోని మొట్టమొదటి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్



**విజయవాడ మేజర్ న్యూస్ :** శామ్‌సంగ్ ఆర్ అండ్ డి ఇన్స్టిట్యూట్ ఇండియా, బెంగళూరు (శ్రీ-బి) కర్ణాటకలోని మొట్టమొదటి మహిళా ఇంజనీరింగ్ కళాశాల, గీతా శిశు శిక్షణ సంఘ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్, మైసూరులో శామ్‌సంగ్ ఫ్లాగ్‌షిప్ గ్లోబల్ సిటిజన్‌షిప్ ప్రోగ్రామ్, శామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ ను ప్రారంభించింది. ఈ చొరవ స్టెమ్ లో లింగ సమానత్వాన్ని పెంపొందించడానికి, సాంకేతిక పరిజ్ఞానంలో కొత్త తరం మహిళా నాయకులను ప్రోత్సహించడానికి శామ్‌సంగ్ అచంచలమైన నిబద్ధతను నొక్కి చెబుతుంది. సెప్టెంబర్ 2022లో ప్రారంభించిన ఎస్ఐసి కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, బిగ్ డేటా, కోడింగ్, ప్రోగ్రామింగ్‌తో సహ ప్రధాన సాంకేతిక నైపుణ్యాలపై దృష్టి సారించిన విస్తృతమైన పాఠ్యాంశాలను కలిగి ఉంది. ఈ చొరవలో నమోదు చేసుకున్న విద్యార్థులు తరగతి గదిలో నిపుణులైన ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ శిక్షణ పొందడానికి, శ్రీ-బి, జీఎస్ఎస్ఎస్ ఇన్స్టిట్యూట్ మార్గదర్శకుల గైడెన్స్‌లో వినూత్న ప్రాజెక్టులపై పనిచేయడానికి అవకాశం పొందుతారు.

## ఎమ్మెల్సీగా పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావును గెలిపించండి



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కె.ఎస్ లక్ష్మణరావు ను గెలిపించాలని కోరుతూ మాజీ పిడిఎఫ్ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం గేయానంద్ మండలంలో పలు విద్య సంస్థల్లో గురువారం ప్రచారం చేశారు. స్థానిక ఎస్ ఆర్ గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలోని అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న అధ్యాపకులకు వెల్ఫేర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. కుల,మత, రాజకీయాలకు అతీతంగా పనిచేసే వ్యక్తి లక్ష్మణరావని ప్రజల కోసం ప్రభుత్వాలపై అనేక ఉద్యమాలు చేసి వారి సమస్యలను పరిష్కరించారని అన్నారు. తిరిగి లక్ష్మణరావు ను గెలిపించాలని కోరారు. అనంతరం అంగలూరు డైట్ కాలేజీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులను కలసి లక్ష్మణరావు ప్రత్యేకతను వివరిస్తూ పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు కు మద్దతు తెలపాలని కోరారు.. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ఎ ఉమామహేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వరలక్ష్మి, సిఐటియు జిల్లా నాయకులు టి. చంద్రపాల్, జన విజ్ఞాన కేంద్ర నాయకులు జె వి వి శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం, సిఐటియు నాయకులు ఆర్సిపి రెడ్డి, బివి శ్రీనివాస్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాటి విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం



**పామర్రు ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ :** కృష్ణ – గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి కి పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ పామర్రు మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం పామర్రు టౌన్ లో గల అన్ని పాఠశాలలు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాల్లో పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. మొదటి ప్రాధాన్యత ఓటును అలపాటికి వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. పార్టీ నాయకులు గొట్టిపాటి లక్ష్మీ దాసు, జొన్న శోభన్ బాబు, రిటైర్డ్ ఎంఈఓ ప్రసాద్ తదితరులు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కూటమి నాయకుల ఆత్మీయ సమావేశం



**తోట్లవల్లూరు ఫిబ్రవరి20 మేజర్ న్యూస్:** ఉమ్మడి గుంటూరు – కృష్ణా జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల ప్రచారంలో భాగంగా తోట్లవల్లూరు మండలం కూటమి ముఖ్య నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు వీరపనేని శివరాం ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శివరాం మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన జరుగనున్న ఎన్నికలలో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు విజయం చేకూర్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ ఆత్మీయ సమావేశంలో మండల పరిధిలోగల బూత్ కన్వీనర్ లు నాయకులు సమన్వయంతో కలసికట్టుగా పని చేసి ఆలపాటి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## ఆలపాటి గెలుపు కోసం ఎమ్మెల్యే వర్ల సోదరుని ప్రచారం



**పామర్రు ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ :** ఈనెల 27వ తేదీన జరగనున్న కృష్ణ – గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ఓటు వేసి గెలిపించాలని స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సోదరుడు వర్ల చాణిక్య ప్రచారం నిర్వహించారు. పామర్రు మండల పరిధిలోని కొండిపరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే గ్రామంలోని పట్టభద్రులను కూడా కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు ఘన విజయాన్ని అందించాలనీ, మొదటి ప్రాధాన్యతా ఓటును వేసి గెలిపించాల్సిందిగా కోరుతూ చల్లపల్లిలో కూటమి నేతలు గురువారం ముమ్మర ప్రచారం చేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీటీసీ పైడిపాములు స్వప్న, ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ తోట కనకదుర్గ, టీడీపీ నేతలు షేక్ నబీఘోరి, మోర్ల శివ, బోలెం నాగమణి తదితరులు పాల్గొన్నారు. జనసేన నేతలు బొందలపాటి వీరబాబు, అడపా రాంబాబు, సూదాని నందగోపాల్, గంగిశెట్టి రాజేంద్ర మరో బృందంగా ఆలపాటి రాజా విజయం కోరుతూ ప్రచారం చేశారు.

# తోటి న్యాయవాదిని మండలికి పంపించడంలో భాగస్వాములు కండి



### రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపించే బాధ్యత కూటమిది

### హైకోర్టును అమరావతి నుండి తరలించేందుకు జగన్ కుట్రలు చేశాడు

### మహత్తర చరిత్ర కలిగిన బందరు కోర్టు చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేద్దాం

### బార్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈ నెల 27న జరిగే గ్రాడ్యుయేట్ శాసన మండలి ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విన్నవించారు. మచిలీపట్నంలో బార్ అసోసియేషన్ ప్రతినిధులతో ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొల్లు రవీంద్ర మాట్లాడుతూ విద్యా వేత్త, రాజకీయ నాయకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించుకున్న వ్యక్తి ఆలపాటి రాజేంద్రప్రసాద్. గత ఎన్నికల్లో తెనాలి అసెంబ్లీ నియోజకవర్గాన్ని జనసేనకు కేటాయించినా... నాదెండ్ల మనోహర్ గెలుపు కోసం అలుపెరుగక శ్రమించారు.

నాటి త్యాగానికి ప్రతిఫలంగానే నేడు ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను ప్రకటించారు. సౌమ్యుడు, విద్యా వేత్తను గెలిపించుకుని పెద్దల సభ గౌరవాన్ని మరింత ఇనుమడింపజేద్దామన్నారు. జగన్ రెడ్డి అరాచక పాలనలో అవస్థలపాలైన రాష్ట్రాన్ని క్రమంగా కాపాడుకుంటూ ఇప్పుడిప్పుడే అభివృద్ధి బాటలో ముందుకు నడుస్తున్నం.ప్రజల ఆస్తుల్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిం చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ లాంటి దుర్మార్గాలపై పోరాటాలు చేసిన ఘనత న్యాయవాదులదే. అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశాం. హైకోర్టును కర్నూలు తరలించేందుకు ప్రయత్నాలు చేస్తే... అమరా వతిలో నిలిపి, కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే. గత ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారు. ఆదాయం లేదు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లేవు. భవిష్యత్ మద్యం ఆదాయా న్ని కూడా తాకట్టు పెట్టారు. స్కూళ్లు ప్రారంభమయ్యే నాటికి కొత్త ఉపాధ్యా యుల నియామకాన్ని పూర్తి చేయాలనే సంకల్పంతో ఉన్నాం. రాష్ట్ర ఆదాయం పెంచడం కోసం పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తున్నాం. గత ఐదేళ్లలో రాష్ట్రం నుండి తరలిపోయిన వారు కూడా తిరిగి వస్తున్నారు. భారీ మెజార్టీతో గెలి పించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా గ్రామాల్లో ఉపాధి హామీ, రోడ్ల నిర్మాణం, పోలవరం, అమరావతి పనుల్ని పరుగులు పెట్టిస్తున్నాం. ఆంధ్రుల హక్కు అయిన విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకున్నాం. త్వరలోనే లా నేస్తం, తల్లికి వందనం పథకాన్ని స్కూళ్లు ప్రారంభమయిన వెంటనే అమలు చేస్తాం. రైతు భరోసాను కూడా అందించబోతున్నాం. బందరు చరిత్రను భవి ష్యత్ తరాలకు తెలియజెబుదాం. వారంలో ఒక రోజు స్కూల్ పిల్లలు బందరు జిల్లా కోర్టును పరిశీలించేందుకు అవకాశం కల్పిస్తానని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. చిన్నతనంలో తనకు జిల్లా కోర్టుతో ఉన్న బంధాన్ని నెమరువేసుకున్నారు. ఇక్కడి నుండి జారీ చేసిన జడ్జిమెంట్ కాపీని విద్యార్థులకు చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉందనన్నారు. 1882 నుండి జడ్జిమెంట్ కాపీలను ఇక్కడ భద్రపరచడం సంతోషకరమని,వాటిని భవిష్యత్ తరాలకు చూపించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. బందరు చరిత్రను మొత్తాన్ని భవిష్యత్ తరాలకు చూపించాలని, అప్పుడే మనమేంటో, మన బందరు విశిష్టత ఏంటో పిల్లలకు తెలుస్తుందని అన్నారు. బందరు అభివృద్ధిలో న్యాయవాదులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గెలుపు ఎప్పుడో ఫిక్స్ అయిపోయిందని, కాకపోతే మెజార్టీపైనే ప్రస్తుతం దృష్టి సారిస్తున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు కొనకళ్ల జగన్నాథరావు, గోపీ చంద్, శావల దేవదత్,, బాబాప్రసాద్, గోపు సత్యన్నారాయణ,మదివాడ రాము పాల్గొన్నారు.

# గత ప్రభుత్వానికి కీలుబొమ్మగా మారిన లక్ష్మణరావుకు ఓటు అడిగే హక్కు ఉందా..?





### గత ఐదేళ్లలో ఎమ్మెల్సీగా పట్టభద్రులకు ఏం చేశారు?

### తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య సూటి ప్రశ్న

**పామర్రు ఫిబ్రవరి20 మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వానికి కీలుబొమ్మగా మారి వారి చెప్పు చేతల్లో నడిచిన పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావును పట్టభద్రులు తిరస్కరించాలని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య పిలుపునిచ్చారు. పామర్రు లోని పాలశీతలీకరణ కేంద్రంలో నియోజకవర్గంలోని కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తల, బూత్ కన్వీనర్లతో గురువారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వర్ల రామయ్య మాట్లాడుతూ శాసనమండలి సాక్షిగా తమ పిడిఎఫ్ శాసనసభ్యుల్ని అప్పటి అధికార పార్టీ ఎమ్మెల్సీ దుర్భాషలాడినప్పుడు కూడా సభలో ఉండి కనీసం పిడిఎఫ్ సభ్యునికి మద్దతు ఇవ్వలేని లక్ష్మణరావు ప్రజలకు ఏ విధమైన సేవ చేస్తారని ప్రశ్నించారు. గత ఐదు సంవత్సరాల కాలంలో ఎటువంటి ఉద్యోగ ప్రకటనలు లేనప్పటికీ పట్టభద్రుల తరఫున ప్రాతినిధ్యం వహించిన లక్ష్మణరావు శాసన మండలిలో ఎందుకు ప్రశ్నించలేకపోయారని పేర్కొన్నారు. గత ముఖ్యమంత్రి కాళ్లకు మొక్కి ప్రొటెం స్పీకర్ పదవి పొందిన విషయం వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. అలాగే ప్రొటెం స్పీకర్ హోదాలో ఉండి పిడిఎఫ్ సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని ఎందుకు తిరస్కరించారో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. జగన్ మోచేతి నీరు తాగుతూ పిడిఎఫ్ అభ్యర్థిగా చలామణి అవుతున్న లక్ష్మణరావు పట్టభద్రులకు ఎటువంటి మేలు చేశారో సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. విద్యారంగంలో మార్పులు చేస్తామని చెప్పి ఎటువంటి సంస్కరణలు తేలేకపోయిన ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయలేదని ఆయన ప్రశ్నించారు. తిరుపతి సిఫార్సుల కుంభకోణంలో పిడిఎఫ్ సభ్యుల పాత్ర ఉన్నప్పుడు దానిపై ఎందుకు మాట్లాడలేదని ఇటువంటి విషయాలన్నిటిని పట్టభద్రులకు వివరించిన తర్వాతనే ఓట్లు అడగాలని కోరారు. ఉపాధ్యాయుల బదిలీల్లో అవకతవకలు జరిగినా ఎందుకు ప్రశ్నించలేదన్నారు. గ్రామాల్లో కూటమి పార్టీలకు చెందిన నాయకులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు ఈ విషయాలను పట్టభద్రులకు వివరించి వారిని చైతన్యపరిచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఓటు వేసేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి పాఠశాలు పునః ప్రారంభించే నాటికే ఉద్యోగ నియామకాలు పెద్ద ఎత్తున చేపడతామని ఇప్పటికే విద్యాశాఖ మంత్రిగా ఉన్న లోకేష్ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేస్తూ ప్రజల్లోకి ఈ విషయాన్ని కూడా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. గత సార్వత్రిక ఎన్నికలలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో కృషి చేసిన విధంగానే నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి శాసన మండలి ఎన్నికలలో ఆలపాటిని అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో శాసనమండలి ఎన్నికల నియోజకవర్గం పరిశీలకుడు నీలాయపాలెం విజయకుమార్, కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఉపాధ్యక్షుడు వల్లూరుపల్లి గణేష్, రాష్ట్ర గౌడ సంక్షేమ – అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, నియోజకవర్గంలోని మండలాల పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, చలసాని రమేష్ చౌదరి(చంటి), రాజులపాటి శ్రీనివాసరావు, వీరపనేని శివరాం, లింగంమనేని రామలింగేశ్వర రావు, పార్టీ సీనియర్ నాయకులు గొట్టిపాటి లక్ష్మీదాసు, జక్కా శ్రీనివాసరావు, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, ఆ పార్టీ నాయకులు మురారి శ్రీనివాసరావు పాల్గొని నాయకులు, కార్యకర్తలకు ప్రచారం, ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై సూచనలను అందజేశారు.

# వైసీపీ ప్రభుత్వంపై తొలిసారి శంఖం ఊదింది విద్యావంతులే..



## రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్

## డీఎస్సీ అభ్యర్థులతో సమావేశమై ఆలపాటికి మద్దతు కోరిన రాష్ట్ర మంత్రి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్న వైసీపీ ప్రభుత్వంపై తొలిసారి శంఖం ఊదింది విద్యావంతులే అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. గురువారం సాయంత్రం అవనిగడ్డలోని ప్రగతి డిఎస్సీ కోచింగ్ సెంటరులో డీఎస్సీ విద్యార్థులతో మంత్రి సుభాష్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ జగన్ ఒక ఉన్మాది అని గ్రహించిన విద్యావంతులు, ఉపాధ్యాయులు వైసీపీ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి సామాన్య ప్రజలను చైతన్యపరచి కూటమికి 93 శాతం స్ట్రైక్ రేట్ తో అత్యధికంగా 164 సీట్లు ఇచ్చారన్నారు. అదే స్ఫూర్తితో ఈనెల 27వ తేదీ జరిగే ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసన మండలి నియోజవర్గానికి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాష్ట్ర మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాదును అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని మంత్రి సుభాష్ విజ్ఞప్తి చేశారు. ఒక నాయకుడు ఎలా ఉండకూడదో జగన్ వద్ద తెలుసుకున్నానని, నాయకులు అంటే ఎలా ఉండా లో కూటమి ప్రభుత్వంలో ఉన్న నాయకులను చూసి తెలుసుకున్నట్లు తెలిపారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ లాంటి మానవతావా దులు తమ ప్రభుత్వంలో ప్రజల కోసం పని చేస్తున్నారని తెలిపారు. పట్టభద్రులకు, డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగాల కల్పనకు మెగా డీఎస్సీ గాని, ఒక్క నోటిఫికేషన్ గానీ ఇవ్వని జగన్ రాష్ట్రం నుంచి 40 పరిశ్రమలను వెళ్ళగొట్టారన్నారు. కూటమి ప్రభుత్వంలో స్టేట్ ఇన్వెస్ట్మెంట్ బోర్డ్ సభ్యునిగా ఉన్న తన పరిశీలనలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లోనే కూటమి ప్రభుత్వం ఆరు లక్షల 83 వేల కోట్ల పెట్టుబడులు సాధించి యువతకు 4.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం హామీ ప్రకారం మెగా డీఎస్సీ అమలు చేసి డీఎస్సీ అభ్యర్థుల జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు. శాసన మండలి ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ జగన్ డీఎస్సీ ఇస్తారని నమ్మి డీఎస్సీ కోచింగ్ కేంద్రంగా ఉన్న అవనిగడ్డలో శిక్షణ కోసం రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చి అనేక ఆర్థిక, కుటుంబ పరమైన ఇబ్బందులు పడుతూ ఐదేళ్లు మోసపోయిన డీఎస్సీ అభ్యర్థులు గత ఏడాది సాగించిన పోరాటంలో కూటమి నాయకులుగా తామంతా వారికి తోడుగా ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన



హామీ ప్రకారం తమ కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ ఇవ్వటంతో పాటు ఉపాధ్యాయ నియామక ప్రక్రియ కొనసాగిస్తూ మరిన్ని డీఎస్సీలు వేస్తుందని ప్రకటించారు. పలు డీఎస్సీల ద్వారా లక్షన్నర ఉపాధ్యాయ పోస్టులు ఇచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. డీఎస్సీ అభ్యర్థులు ఆలపాటి రాజేంద్రప్రసాదును అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. విద్యావేత్తగా న్యాయవాదిగా మాజీ రాష్ట్ర మంత్రిగా అపార అనుభవంతో పట్టభద్రుల, ఉపాధ్యాయుల, డీఎస్సీ అభ్యర్థుల సమస్యలు కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయించగల విశిష్టమైన వ్యక్తి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అని తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పరిష్కరించదగ్గ సమస్యలను నేరుగా ఆయన వద్దకు తీసుకువెళ్లి పరిష్కారాలు చూపే ఆలపాటి రాజాకు పట్టభద్రులు, డీఎస్సీ అభ్యర్థులు ప్రతి ఒక్కరు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, బొబ్బా గోవర్ధన్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల సమస్యలు తీర్చగలగిన వ్యక్తి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్






## తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్

## పట్టభద్రుల సమస్యలు పరిస్కారం కోసం పనిచేస్తా

## ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** బెంజ్ సర్కిల్ నారాయణ జూనియర్ కాలేజీ ఆవరణలో నారాయణ విద్యాసంస్థల అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బందితో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు పాల్గొని ప్రశంగించారు. ముందుగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం అధ్యాపకులు దాచుకున్న డబ్బులు కాజేసి, వారి బకాయిలు నిలిపివేసి వారిని ఇబ్బందులు పెట్టారన్నారు. ఆలపాటి రాజా లాయర్గా, విద్యార్థి నాయకుడిగా, మంత్రిగా ఉన్నత స్థానానికి చేరారు. సభలో తన వాణి వినిపిస్తారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, విద్యాశాఖ మంత్రి లోకేష్ కి చెప్పి పట్టభద్రుల సమస్యలు తీర్చగలరని తెలిపారు. ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఓటు వేసేటప్పుడు జాగ్రత్త వహించాలని, పట్టభద్రుల సమస్యలు పరిస్కారం కోసం పనిచేస్తానని తనకు చక్కటి మెజార్టీ అందించాలని కోరారు. పరుచూరి అశోక్ బాబు మాట్లాడుతూ శాసన మండలిలో విద్యావంతులు, ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న నాయకులు ఆలపాటి రాజా అన్నారు. ఈ కార్యక్రమంలో గద్దె క్రాంతి కుమార్, చెన్నూపాటి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ఉపాధ్యాయులను మద్యం షాపులు వద్ద పెట్టారు





## చంద్రబాబు ఉపాధ్యాయుల గౌరవం నిలబెట్టారు

## ఆలపాటి రాజా విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన గద్దె అనురాధ

**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** చంద్రబాబు ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్రతిసారి కూడా ఉపాధ్యాయుల గౌరవం నిలబెడుతూనే ఉందని, కరోనా సమయంలో ఉపాధ్యాయులను మద్యం షాపులు వద్ద పెట్టిన ఘనత జగన్ ప్రభుత్వందే అన్నారు. గురువారం ఉదయం లబ్బీపేటలోని సిద్ధార్థ మహిళా కాలేజీల, బెంజ్ సర్కిల్ వద్ద గల గౌతమ్ డిగ్రీ కాలేజీలలోని ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ పట్టభద్రులను జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ కలిసి ఆలపాటి రాజాని గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ ఆలపాటి రాజేంద్రప్రసాద్ సమర్థత గల నాయకుడని అటువంటి వ్యక్తి శాసనమండలిలో ఉంటే పట్టభద్రుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ప్రభుత్వ ఉపాధ్యాయులను కౌన్సిలింగ్ ద్వారా వారి సీనియార్టీ ప్రకారం వారు కోరిన విధంగా బదిలీలు చేయడం జరిగిందన్నారు. కానీ వైకాపా ప్రభుత్వంలో వైకాపా నాయకులకు అనుకూలంగా ఉన్నవారికి, వైకాపా నాయకుల రికమండేషన్ ఉన్నవారికి అడిగిన చోటికి బదిలీ చేసి మిగిలిన ఉపాధ్యాయులను వేధించారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక మెగా డీఎస్సీ పై సంతకం చేశారని, పట్టభద్రులైన వారికి నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు అనేక రకాలుగా సంస్కరణలు తీసుకొస్తున్నారన్నారు. అభివృద్ధిలో ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వానికి ఎక్కడ బ్రేకులు పడకుండా ఉండేందుకు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేరు ముందు ఒకటి అంకె వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో పేరేపి ఈశ్వర్, మల్లెల రామకృష్ణలతో పాటు కళాశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు ఉన్నారు.



## ఊపందుకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాలు ఊపొందుకున్నాయి. కూటమి నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం వేగవంతం చేశారు. గురువారం స్థానిక ఒకటో వార్డు పరిధిలోని గాంధీక్షేత్రం, మండలిపురం, సింహాద్రి కాలనీల్లో కూటమి నాయకులు డేగల రాఘవ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేశారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ తో కలిసి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం సింహాద్రి కాలనీ మండలిపురంలో పట్టభద్రుల ఇంటింటి ప్రచారం నిర్వహించి మొదటి ప్రాధాన్యత ఓటును ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆలపాటి గెలుపు నిరుద్యోగ యువత సమస్యకు పిలుపు అన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు లింగం బాబూరావు, డేగల రాకేష్ పాల్గొన్నారు.

## ఆలపాటి గెలుపు కోసం కూటమి నాయకులు ప్రచారం



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో ఓటర్ల ఇంటి ఇంటికి తిరికి ఎన్నికలల్లో పట్టభద్రులు కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్కు ఓట్లు వేసి గెలిపించాలని టీడీపీ కూటమి నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), ఐనపూడి భానుప్రకాష్లు గురువారం పట్టభద్రులను కలసి అభ్యర్థించారు. ప్రతి ఒక్కరు తమ మొదటి ప్రాధాన్యత ఓటును ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాదుకు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు సీతారామరాజు, మాజీ సర్పంచ్ లు మునిపల్లి బుజ్జీ, ఆరుంబాక రవి, ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్, కొడాలి లక్ష్మణ్, గ్రామ పార్టీ అధ్యక్షులు దాసం రామకృష్ణ, ఆత్కూరి నాగరాజు, జనసేన నాయకులు కొండవీటి కృష్ణమూర్తి, సుగ్గున పవన్ కుమార్, కొండవీటి శ్రీనివాస్, టీడీపీ నాయకులు పరికే చలపతి, సూరపనేని శివప్రసాద్, గుత్తికొండ వర ప్రసాద్, మేక శ్రీనివాసరావు, జీళ్ళ శ్రీనివాస్, ఆరుంబాక పృథ్వి, రాచురి రాజశేఖర్, తిరుములశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని మోడీకి పాలాభిషేకం

**నందిగామ, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:** ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖాగుప్త ప్రమాణ స్వీకారం సందర్భంగా నందిగామ మండల ఆర్యవైశ్య సంఘం, నందిగామ వాసవి క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు., ఈ సందర్భంగా ఆయా సంఘాల సభ్యులు చవట నాగేశ్వరావు, కేతేపల్లి సత్యం బాబు, కొప్పు మురళి, ఊటుకూరు సత్యనారాయణ గుప్తా, పులిపాటి లక్ష్మణరావు మాట్లాడుతూ రేఖాగుప్త న్యాయవాదిగా 4 పర్యాయాలు కౌన్సిలర్ గా, మేయర్ గా, పలు విశ్వవిద్యాలయాలు కార్యదర్శిగా, బిజెపి పార్టీలో పలు పెదవులను క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేసిన రేఖాగుప్త పాటు ఢిల్లీ ఎన్నికల్లో పది స్థానాలలో ఆర్యవైశ్యులు గెలుపొందడం అభినందనీయమన్నారు.. రేఖా గుప్తాకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హోం మంత్రి అమిత్ షా, బిజెపి శ్రేణులకు ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల సభ్యులు పబ్బతి సీతారాం గుప్తా, కేతేపల్లి ఆంజనేయులు, పబ్బతి కిషోర్, మారం సత్యనారాయణ, సముద్రాల ఈశ్వరయ్య, అడ్డగిరి కృష్ణమూర్తి,కొత్త భాను ప్రసాద్,, టి సీతారామయ్య, కె సత్యనారాయణ, కామేశ్వరరావు, నకరికంటి వెంకటేశ్వరరావు మహంకాళి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితులకు స్పెషలిస్ట్ డాక్టర్స్ వైద్య సేవలు



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ యం సుహాసిని పర్యవేక్షణలో ఏ కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రతి గురువారం కిడ్నీ స్పెషలిస్ట్ వైద్యులచే ఉచిత కిడ్నీ పరీక్షలు, ఉచిత వైద్యం అందించడం జరుగుతుంది అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి దివ్య తెలిపారు. ప్రతి గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్యులు అందుబాటులో ఉంటారని మండల ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యధికారి తెలిపారు.

## ప్రభుత్వం అప్కాస్ ను రద్దు పరుస్తూ తీసుకున్న నిర్ణయం ఉపసంహారించుకోవాలి



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఆప్కాస్‌ను రద్దు పరుస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) డిమాండ్ చేసింది. ఈ మేరకు స్థానిక ఏఐటీయూసీ నాయకులు పట్టణంలో మున్సిపల్ కమిషనర్ రామ్మోహనరావును కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఏఐటియుసి నాయకులు విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ కార్మిక ఉద్యోగుల వేతనాలు చెల్లింపు, పనుల నిర్వహణ బాధ్యత స్థానిక మున్సిపల్ శాఖకే ఉండాలని ప్రైవేటు సంస్థలకు అప్పగించవద్దని వారు కోరారు. అవుట్ సోర్సింగ్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. పర్మినెంట్ కార్మికులకు దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికుల వేతనాల పెంపుపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వెంటనే అమలు చేయాలని, జనాభా ప్రాతిపదికన కార్మికులను పెంచాలని వారు కోరారు. మరణించిన రిటైర్డ్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను నియమించేలా చర్యలు తీసుకోవాలని అవుట్ సోర్సింగ్ కార్మికుల రిటైర్మెంట్ వయసును 62 సంవత్సరాలకు పెంచాలని ఇంకా పలు సంక్షేమ పథకాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు, మునిసిపల్ కార్మిక నాయకులు వాసు, భాస్కరరావు, విజయ్ కుమార్, నాగేంద్రబాబు, రాముడు, శాంత కుమారి, జ్యోతి, వినోద్, వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# క్షుణంగా చదివి అర్థం చేసుకున్నప్పుడే ఉన్నతంగా రాణించేందుకు అవకాశం

### బట్టీ విధానానికి స్వస్తి పలకాలని విద్యార్థులకు కలెక్టర్ బాలాజీ సూచన



**గుడివాడ, మేజర్ న్యూస్:** ప్రతీ విద్యార్థి పాఠ్యపుస్తకాలను క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకున్నప్పుడే విజ్ఞానాన్ని పెంపొందించుకుని ఉన్నతంగా రాణించేందుకు అవకాశం కల్గుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. గుడివాడ ఏజీకే మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులతో జిల్లా కలెక్టర్ పార్యాంశాలు వారి అభిరుచులతో గురువారం ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'నాకు సాధ్యమే' కార్యక్రమం ద్వారా బాల్యంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఉన్నత శిఖరాలకు చేరుకున్న మహోన్నత వ్యక్తుల గాధలను అర్థం చేసుకుని వారిని మార్గదర్శకంగా తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి పాఠ్యపుస్తకాలను క్షుణంగా చదివి అర్థం చేసుకున్నప్పుడే పోటీ పరీక్షల్లో తిరుగులేని విజయం సొంతం చేసుకోవచ్చు అన్నారు. నోట్స్ లను బట్టిపట్టే విధానానికి స్వస్తి పలకాలని, పుస్తకాలను చదువుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. బాల్యంలో అనేక కష్టాలు ఎదుర్కొని ఉన్నత శిఖరాలకు చేరుకున్న సచిన్ టెండూల్కర్, జెఆర్డి టాటా, వంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా కళాశాలలో చదువుకోకుండా ప్రైవేట్ గా డిగ్రీ పాసై ఐఏఎస్ సాధించిన తన తోటి మిత్రుని గాధను విద్యార్థులకు వినిపించి, కార్పొరేట్ పాఠశాలలోనే చదివితే ఐఏఎస్ సాధించగలమని అపోహను విడనాడాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని ఎంతోమంది ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉద్యోగులు కేంద్ర సర్వీసులలో అత్యున్నత స్థాయిలో ఉన్నారని కలెక్టర్ డీకే బాలాజీ ఈ సందర్భంగా విద్యార్థులకు గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** రానున్న వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి నివారించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా పరిషత్ సీఈవో కన్నమనాయుడు అన్నారు. గురువారం మండలంలోని చోరంపూడి ఆముదాలపల్లి సిపిడబ్ల్యు స్కీములను పరిశీలించి తనిఖీ చేశారు. సిపిడబ్ల్యు స్కీములవద్ద చెరువుల నీటి సామర్ధ్యతను,ఫిల్టర్ బెడ్లు, సంపులను పరిశీలించారు.గ్రామస్తుల సమవేశం ఏర్పాటు చేసి సమస్యలను తెలుసుకొన్నారు. ఈతనిఖీలలో సీఈఓ కన్నమ నాయుడు తోపాటు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, శైలజ, ఆముదాలపల్లి పంచాయతీ కార్యదర్శి ప్రసన్నలక్ష్మి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుంభమేళలో పాల్గొనే అవకాశం కల్పించిన ఏపీఎస్ ఆర్టీసీకి కృతజ్ఞతలు



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ, పరిసర ప్రాంతాల ప్రజలకు మహా కుంభమేళలో పాల్గొనే అవకాశం కల్పించిన ఏపీఎస్ ఆర్టీసీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు ఏపీఎస్ ఆర్టీసీ యూనియన్ నాయకులు మదన్ పేర్కొన్నారు. బెజవాడ సురేష్ ఆధ్వర్యంలో గుడివాడ నుండి మహా కుంభమేళాకు భక్తులతో వెళుతున్న ఆర్టీసీ బస్సును మదన్ గురువారం ప్రారంభించారు. గుడివాడ డిపో డి.ఎం, సి.ఐ ల సహకారంతో గుడివాడ నుండి మొట్ట మొదటిసారిగా మహా కుంభమేళాకు బస్సు సర్వీసు నడపడం జరిగిందని, ప్రయాణికులు వ్యక్తిగత శుభకార్యాలకు, పుణ్యక్షేత్రాల దర్శనకు సురక్షితమైన ఆర్టీసీ బస్సులను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రయాణికులు, ఆర్టీసీ డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా విజయ డైరీ 60వ వజ్రోత్సవ వేడుక



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండలంలోని కేంద్రమైన దేవరకోట పాల ఉత్పత్తిదారుల సహకార సంఘంలో కృష్ణా మిల్క్ యూనియన్ 60 వసంతాల వజ్రోత్సవాల వేడుకలు సంఘ అధ్యక్షులు వేమూరి రత్నగిరిరావు అధ్యక్షతన గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు ప్రసంగిస్తూ పాల రైతులకు అధిక పాల ఉత్పత్తికి చెయ్యవలసిన మేపు విధానాలు, మినరల్ మిక్సర్, నట్టల మందుల వాడకం, సబ్సిడీపై యూనియన్ అందించే దాణా మేలు రకమైన సెమన్, ధర వ్యత్యాసం గురించి రైతులకు క్షుణ్ణంగా వివరించారు. మేనేజర్ చిట్టూరి.దామోదర గోపీనాథ్, సూపర్వైజర్ తమ్మన.సురేష్ కుమార్, వేతన కార్యదర్శి తుమ్మల.వెంకటేశ్వర రావు, పాలకవర్గ సభ్యులు, పాల ఉత్పత్తి దారులు పాల్గొన్నారు. అధిక పాలు సరఫరా చేసిన రైతులకు, మూడు తరాలుగా కేంద్రములో పాలు పోస్తున్న రైతులను ఛైర్మన్ చలసాని ఆంజనేయులు ఘనంగా శాలువాలతో సన్మానించారు.

## వైభవంగా ప్రతిష్టా మహోత్సవ పూజలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** పాగోలు కైవల్యాశ్రమ చలాచలబోధోపదేశ మందిర ప్రాంగణంలో శ్రీకమలాత్మిక సహిత అచలేశ్వర పంచాయతన ప్రతిష్టామహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం ఉదయం దశ మహావిద్య అనుష్టానములు, ఊరేగింపు, శ్రీచక్రార్చన, చండీ హోమము, దత్తాత్రయ హోమము, సాయంత్రం ధాన్యాధివాసము, మూల మంత్ర హోమము, ఆజ్యపూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలు విద్యా సాగర్ గురూజీ పర్యవేక్షణలో డా.వడ్లమాని సుబ్రహ్మణ్య అవధాని, కేదారశ ర్మలచే జరిగాయి. మేనేజింగ్ ట్రస్టీ చాపరాల గాంధీప్రసాద్, ట్రస్టీ మేకా బంగారుబాబు, వక్కలగడ్డ దుర్గాప్రసాద్ దంపతులు, భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## ఘనంగా జె ఆర్ సి కాలేజ్ విద్యార్థుల ఫేర్వెల్ డే వేడుకలు



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ :** పట్టణం లోని స్థానిక వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపం లో జెఆర్‌సి కాలేజీ విద్యా సంస్థల ఇంటర్మీడియట్ విద్యార్థుల ఫేర్వెల్ డే వేడు కలలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ విశిష్ట అతిథులుగా మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుంచే చదువుతోపాటుగా క్రమశిక్షణ అలవర్చుకోవాలని తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉండాలని గురువులను గౌరవించాలని సమాజం పట్ల శ్రద్ధ వహించాలని జగ్గయ్యపేట పట్టణాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చేలా మీరు అంకితభావంతో పెరగాలని భవిష్యత్తు అంతా యువత అయిన మీ చేతుల్లోనే ఉందని రానున్న ఎగ్జామ్స్ లో మంచి మార్కులు సాధించి జె ఆర్ సి విద్యా సంస్థకు పట్టణానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తెలియజేశారు. జె ఆర్ సి కాలేజ్ పూర్వ విద్యార్థులైన చిన్నారి నాగిని సీపీ సీఎం లో ఆల్ ఇండియా 12వ ర్యాంకు సాధించడం జగ్గయ్యపేట పట్టణానికి మంచి గుర్తింపు తెచ్చిందని ఈ సందర్భంగా హర్షించారు. చిన్నారి నాగిని ను ఆశీర్వదించారు. అలాగే పూర్వ సంవత్సరం జెఆర్సి కాలేజీలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచి జగ్గయ్యపేట పట్టణంలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జె ఆర్ సి విద్యాసంస్థల చైర్మన్ రంగాపురం నరసింహారావు, కరస్పాండెంట్ పెనుగొండ రాజీవ్, ప్రిన్సిపల్ రమేష్, జె ఆర్ సి కాలేజ్ అనుబంధ సంస్థల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థి కృషితో మరుగుదొడ్ల నిర్మానం

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లిలోని వరదా రామలింగయ్య ఎంపీపీ పాఠశాల పూర్వవిద్యార్థి, పశ్చిమ గోదావరి జిల్లా కెనరా బ్యాంకు జనరల్ మేనేజర్ తోట రవిచంద్ర కృషితో పాఠశాల ఆవరణలో మరుగుదొడ్ల నిర్మాణం జరిగింది. విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని హెచ్ఎం సూచనతో స్పందించిన జీఎం రవిచంద్ర చల్లపల్లి కెనరాబ్యాంకు సౌజన్యంతో రూ. 1.50లక్షల నిధులు మంజూరు చేయించారు. ఈ నిధులతో రెండు మరుగుదొడ్లు, వరండాకు గ్రిల్స్ ఏర్పాటుచేశారు. గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో నిర్మాణాల ప్రారంభం చేయగా, కార్యక్రమంలో ఎమ్మీవో పి.వెంకటేశ్వరరావు, పూర్వవిద్యార్థి రవిచంద్ర, హెచ్ఎం సూర్యదేవర పద్మజ, ఉపాధ్యాయురాలు మహమ్మద్ షాహీనాలు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎమ్ఈ సర్వేకు సహకరించండి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎమ్ఈ) సంబంధించిన సర్వేకు సహకరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ తాడిగడప మున్సిపాలిటీలోని పోరంకి జెడ్పి ఉన్నత పాఠశాల పరిధిలో పర్యటించి ఎంఎస్ఎమ్ఈ ల సర్వే తీరును పరిశీలించారు. సర్వేకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఈ సందర్భంగా ఆయన సిబ్బందిని ఆరా తీశారు. ఎంఎస్ఎమ్ఈ లకు సంబంధించిన చిరునామాలు కనుక్కోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మని సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అటువంటి వాటిని సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు సహకారంతో ఎంఎస్ఎంఈకు సమగ్ర మద్దతు అందించడంతో పాటు పోటీతత్వం, బలమైన వ్యాపారాన్ని ప్రోత్సహించడానికి సంకల్పించిందని, అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఈల నమోదుకు మొబైల్ యాప్ ఆధారిత సర్వేను చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. దీంతో స్టార్టప్ ఇండియా, ముద్ర, పీఎం విశ్వకర్మయోజన, పీఎంఈజీపీ, పీఎం ఎఫ్ఎంఈ, సీజీటీఎంఎస్ఈ వంటి పథకాలకు చేయూతనివ్వాలనేది ప్రభుత్వ లక్ష్యం అన్నారు. వీటికి మార్కెటింగ్ సౌకర్యంతో పాటు ఆలస్యమైన ఆర్థిక చెల్లింపుల సమస్యలను పరిష్కరించడం, ఐఎస్ఐ గుర్తింపు వంటివాటికి సహకారం లభిస్తుందన్నారు. కాబట్టి సర్వేపై అపోహలను వీడి సర్వేకు పూర్తి స్థాయిలో సహకరించాలని వ్యాపార యజమానులను కోరారు. ఈ క్రమంలో ఆయన మచిలీపట్నం, ఉయ్యూరు మున్సిపల్ కమిషనర్లతో ఫోన్లో మాట్లాడి వారి పరిధిలోని పరిశ్రమలకు సంబంధించిన సర్వేను వేగవంతం చేసి మార్చి 15 కల్లా పూర్తి చేయాలని సూచించారు. జిల్లా పరిశ్రమల అధికారి ఆర్ వెంకట్రావు, తాడిగడప మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్, విద్యుత్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



## సమస్యల పరిష్కారానికే క్షేత్ర పర్యటనలు

**గుడివాడ, మేజర్ న్యూస్:** సమస్యల పరిష్కారానికే క్షేత్ర పర్యటనలు చేపట్టినట్టు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. 17వ వార్డులో ఎమ్మెల్యే గురువారం పర్యటించి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే పలు సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ చేసి తక్షణ చర్యలు తీసుకున్నారు. ఇతర సమస్యలను కూడా త్వరగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రజలకు భరోసా ఇచ్చారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించేందుకే గ్రామాలు, పట్టణంలోని వార్డుల్లో స్వయంగా పర్యటనలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. వార్డులకు వచ్చినప్పుడు తనను కలవలేకపోయిన ప్రజలు ప్రజావేదిక కార్యాలయంలో సమస్యలపై అర్జీలను ఇవ్వవచ్చన్నారు. సమస్యల పరిష్కారానికి తనతో పాటు, ప్రజా వేదిక కార్యాలయం నిరంతరం పనిచేస్తుందన్నారు. ఎమ్మెల్యే పర్యటనలో 17వ వార్డు కూటమి నాయకులు, వార్డు పెద్దలు పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరాలతో గుడివాడ పట్టణాన్ని జల్లెడ పడుతున్న గుడివాడ పోలీసులు

**అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా: 1టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాస్**



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ సబ్ డివిజన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘాని ఏర్పాటు చేసినట్టు గుడివాడ 1టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ఆదేశాల మేరకు గుడివాడ సబ్ డివిజన్ డి.ఎస్.పి ధీరజ్ వినిల్ పర్యవేక్షణలో డ్రోన్ కెమెరాలతో గుడివాడ డివిజన్ పరిధిలో తనిఖీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సిఐ మాట్లాడుతూ గుడివాడ డివిజన్ లో డ్రోన్ కెమెరాల ద్వారా చాటుమాటుగా చేసే బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం, మత్తు పదార్థాలు సేవించడం, పేకాట, కోడిపందాలు ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన పాల్గొన్న వెంటనే రైడ్ చేసి చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. స్కూల్ కాలేజీలు విరామ సమయంలో వివిధ ప్రదేశాల్లో కాలక్షేపం చేసే విద్యార్థులపై కూడా నిఘా ఉంటుందన్నారు. మత్తు మాదకద్రవ్యాలు బానిసలవుతున్న విద్యార్థులపై థర్డ్ ఐ లాగా డ్రోన్ కెమెరాలు పనిచేస్తాయన్నారు. స్కూల్స్ కాలేజీలు ప్రదేశాల్లో డ్రోన్ కెమెరాలు సహాయంతో మహిళల భద్రతపై కూడా నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. డ్రోన్ కెమెరాల నిఘాతో గుడివాడ పరిసర ప్రాంతాలు అన్ని తమ కనుసన్నల్లోనే ఉంటాయని, ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తే వెంటనే చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు




## అంగలూరు సంపద కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం అంగలూరు గ్రామంలోని చెత్త నుండి సంపద కేంద్రం ను జిల్లా కలెక్టర్ డికె బాలాజీ ఆకస్మిక తనిఖీ చేసారు. అలాగే అధికారులతో కలసి గంటకుపైగా గ్రామంలో పర్యటించిన కలెక్టర్ నివాస గృహాలకు వెళ్ళి చెత్త సేకరణ రోజువారీ నిర్వహిస్తున్నారా, చెత్త బుట్టలు వేరు వేరుగా పెడుతున్నారా, తడిచెత్త పొడిచెత్త లపై అధికారులు అవగాహన చేసారా అంటూ పలు రీతులుగా మహిళలను, గ్రామస్తులను ప్రశ్నిస్తూ, అవగాహననూ కలుగచేసారు. అనంతరం సంపద కేంద్రాల నిర్వహణ, చెత్త సేకరణ, తడిచెత్త పొడిచెత్త లను వేరుచేయడంలపై పనితీరు మరింత మెరుగైనరీతిలో వుండాలని పంచాయతీ అధికారులకు సూచించారు. షెడ్ల పరిస్థితులు బాగుచేయాలని, ప్రత్యేక శ్రద్ధతో సంపద కేంద్రాలు నిర్వహణ చేయవలసిన అవసరతను కార్యదర్శికి నొక్కి చెప్పారు. అదేవిధంగా డివిజన్, మండల స్థాయి అధికారులు పర్యవేక్షణ చేస్తూ గ్రామాల్లో పారిశుధ్య నివారణకు కృషి చేయాలని కలెక్టర్ బాలాజీ సూచించారు. గ్రామంలో డ్రైనేజీ పూడికతీత పనులు చేయాలంటూ గ్రామస్తులు విన్నవించగా పరిష్కారానికి చర్యలు చేపట్టేలా కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో, ఎంపిడిఓ విజయసారధి, తహశీల్దార్ లోకరాజు, పంచాయతీ కార్యదర్శి ఎలీషారావు, విఆర్వో లక్ష్మయ్య పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ట్రై సైకిల్స్ అందించిన ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ :** పట్టణంలో స్థానిక శాసన సభ్యు లు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా దివ్యాంగులకు ట్రై సైకిల్స్ అందజేశారు. బూదవాడ గ్రామానికి చెందిన గడ్డం త్రివేణి, రామచంద్రాపురం గ్రామానికి చెందిన మురికిపూడి సాత్విక్, మల్కాపురం గ్రామానికి చెందిన బలంతు వెంకటరావు, మంగొల్లు గ్రామా నికి చెందిన గాలి ఆదిలక్ష్మి, కంభపాడు గ్రామానికి చెందిన సోంపొంగు కనకరత్నం, వీరికి శ్రీరాం తాతయ్య మూడు చక్రాల బండ్లు ఇవ్వడం జరిగింది. ఈ బండ్లు రావడానికి కృషి చేసిన జగ్గయ్యపేట నియోజకవర్గం దివ్యాంగుల అధ్యక్షులు వడ్డెపూడి ఉమామహేశ్వరరావు ని అభినందించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు కార్యాలయ భవనం గురించి, చుట్టు ప్రక్కల సిమెంట్ లలో పరిశ్రమలు దివ్యాంగులకు ఉన్న జి.ఓ ప్రకారం 5% నిధులు దివ్యాంగుల సంక్షేమానికి ఉపయోగపడే విధంగా చేయాలని తాతయ్య కి విజ్ఞప్తి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ పరిశ్రమల ద్వారా సహకారం అందేలాగా చూస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రటరీ గొనె విజయలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, సింగం వీర్రాజు పలువురు దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.



## భక్త మహాశివులకు మహాశివరాత్రి ఆహ్వానం

**వత్సవాయి, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ :** మండలంలో లింగాల గ్రామంలో పవిత్ర మునేటి ఒడ్డున వేంచేసి ఉన్న శ్రీ గంగా సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానములో భక్త మహాశివులకు మహా శివరాత్రి ఆహ్వానం ఆలయ నిర్వాహకులు పలికారు. 26-02-2025 బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెల్లవారుజామున 3 గంటల నుండి స్వామి వారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమములు జరుగును. ఉదయం 10 గంటల నుండి దేవాలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం జరుగును. ఈ మహా అన్నదాన కార్యక్రమానికి విరాళాలు ఇవ్వదలచిన దాతలు వస్తురూపేనా గాని, ధన రూపేనా గాని, ధాన్యరూపమైన గాని ఇవ్వవచ్చునని ఆలయ నిర్వాహకులు తెలిపారు. అన్నదాన వివరాలకు 9849857276 నెంబర్ కి సంప్రదించగలరు. సాయంత్రం 7గంటల నుండి స్వామి వారి కళ్యాణ మహోత్సవము అత్యంత వైభవంగా జరుగును. ఈ కళ్యాణ మహోత్సవంలో దంపతులు ఎవరైనా కూర్చోవచ్చును. మన శివాలయం ప్రాంగణంలో సినీ సంగీత విభా వారి, జానపద పాటలు నృత్య ప్రోగ్రాం జరుగును. ఈ శివరాత్రి తిరునాళ్లకు భక్తుల సౌకర్యం కొరకు పవిత్ర మునేటి ఒడునా జల్లు స్నానం ఏర్పాటు చేయబడినది. పిండ విధానాల కొరకు ప్రత్యేక ఏర్పాటు చేయడం జరిగినది. ఈ మహా శివరాత్రి మహోత్సవము సందర్భంగా మన దేవాలయ ప్రాంగణంలో భక్తులు ఆనందానికి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగినదని వారు తెలిపారు. వేలాది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని మహా శివుని అనుగ్రహం పొందాలని వారు కోరారు.

## డీసిల్టింగ్ నిరంతరం జరుగుతుండాలి

**వర్షాకాలంలో రోడ్లపైన నీటి నిల్వలు తలెత్తకుండా ఉంటాయి**

**వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వర్షాలు పడినప్పుడు రోడ్డు మీద నీరు నిలువ ఉండకుండా ఉండేందుకు నగరంలో నిరంతరం డీసిల్టింగ్ ప్రక్రియ జరుగుతూ ఉండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం రోడ్డు, ఆటోనగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్, కోనేరు శ్రీధర్ వీధి, గురునానక్ కాలని, ఆంధ్రా లయోలా కాలేజ్ రోడ్డు, పర్యటించే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో డీసిల్టింగ్ పనులు కచ్చితంగా జరుగుతూ ఉండాలని, వర్షాలు పడినప్పుడు నగరంలో రోడ్ల పైన ఎక్కడా నీటి నిల్వలు ఉండకుండా సైడ్ కాలవల్లో నీటి ప్రవాహం వెళ్లేటందుకు వీలుగా ఉండాలని, దానికి ముందస్తుగా మైనర్, మీడియం, మేజర్ డ్రైన్ లలో డీసిల్టింగ్ పనులు చేస్తూ, నిరంతరం కాలువలో పూడికలు తీస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం రాకముందే డీసిల్టింగ్ ప్రక్రియను పూర్తి చేస్తే, వర్షాకాలంలో రోడ్లపైన నీటి నిల్వలు వంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని కమిషనర్ అన్నారు. తదుపరి కోనేరు శ్రీధర్ వీధిలో ఉన్న లక్ష్మీపతి అప్పారావు సరోజినీ నగరపాలక సంస్థ పార్క్ ను సందర్శించారు. నిర్వహణలో ఎటువంటి జాప్యం ఉండరాదని, ఇంజనీరింగ్, ప్రజారోగ్యం, ఉద్యానవన సిబ్బంది సమన్వయంగా ఉంటూ పార్క్ నిర్వహణ సక్రమంగా చేయాలని అధికారులను ఆదేశించారు. లయోలా కాలేజ్ రోడ్డు వద్ద గల మూడు బిన్నుల సెంటర్ లొకేషన్ ని సందర్శించారు. మూడు రంగుల చెత్తబుట్టలను అక్కడ పెట్టి ప్రజలకు అర్థమయ్యే రీతిలో వ్యర్థలు వేరు చేసే ప్రక్రియ, నిర్వహణ సెంటర్ ను సుందరీకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ ప్రభుదాస్, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి వెంకటనారాయణ, సూపరింటెండెంటింగ్ ఇంజనీర్లు పి సత్యనారాయణ, పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సామ్రాజ్యం, శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ గోపి నాయక్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ బంధాలను బలపరిచే 'ఫ్యామిలి బ్లూమ్'

## ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి







**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య కృష్ణలంక శాఖలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా 'ఫ్యామిలి బ్లూమ్' అనే వినూత్న కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి కుటుంబ ఔన్నత్యాన్ని గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి మాట్లాడుతూ సంస్కారవంతమైన, విలువలతో కూడిన మంచి ప్రవర్తన పిల్లలకి "మన భావి భారత పౌరులకి" కుటుంబం ద్వారా అలవడతాయని, "వసుధైక కుటుంబం మన భారతదేశం" భారతీయ విలువలు ఉమ్మడి కుటుంబ వ్యవస్థపై ఆధారపడి ఉంటాయని ఉద్ఘాటించారు. తల్లి ప్రేమాప్యాయతలకి ప్రతిరూపమైతే, తండ్రి బాధ్యతలకి మూలము, తల్లిదండ్రులు ఇద్దరు మీద పిల్లల యొక్క భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. అలాగే అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలని గౌరవించడం, వారిని జాగ్రత్తగా చూసుకోవడం మనందరి బాధ్యత అని, ఈ కుటుంబ బంధాలను బలపరిచే కార్యక్రమం ఈ మా శ్రీ చైతన్య "ఫ్యామిలి బ్లూమ్" అని తెలియజేశారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులను తగిన విధంగా సన్మానించుకొని సర్ప్రైజ్ గిఫ్ట్ ఇచ్చారు. తల్లిదండ్రులు, తాతయ్యలు కుటుంబ విశిష్టతను నేటి తరానికి సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.జి.యం. యం.మురళి, ఆర్.ఐ.జె రాజేష్ బాబు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులకు కుటుంబ నైతిక విలువలను తెలియజేశారు.

# లార్స్ లాబ్స్‌లో రూ.2.30లక్షలతో 34 మంది విద్యార్థులకు కొలువులు

**బహుళజాతి ఔషధ, బయోటెక్నాలజీ సంస్థలో ప్రాంగణ ఎంపికలు**

**గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు 34 మంది ఎంపిక**



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** భారతీయ బహుళజాతి ఔషధ, బయోటెక్నాలజీ సంస్థ విశాఖపట్నం లార్స్ లాబ్స్ ప్రాంగణ ఎంపికలు జరుపగా 16 మంది ఎలక్ట్రికల్, 18 మంది మెకానికల్ విద్యార్థులు వార్షిక ఆదాయం రూ.2.30 లక్షల వేతనంతో ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎన్. రాజశేఖర్ మాట్లాడుతూ లార్స్ లాబ్స్ అనే సంస్థ యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్ (ఎపిఐ), జనరిక్ ఫార్ములేషన్స్, కస్టమ్ సింథసిస్ (సిడి ఎంఓ), బయోటెక్నాలజీ, వెటర్నరీ ఎపిఐ,, అగ్రోకెమికల్స్ వంటి విభాగాల్లో నైపుణ్యాన్ని కలిగి ఉందని తెలియజేసారు. ఈ సంస్థలో ఉద్యోగాలు సాధించిన వారికీ ప్రతి సవంత్సరం రేటెన్షన్ బోనస్ రూపంలో రూ.25 వేలు చెల్లిస్తుందని, వారికీ భోజన సదుపాయాలతో పాటు, రవాణా ఖర్చులు కూడా లార్స్ సంస్థే భరిస్తుందని, ప్రతి ఏటా రూ.40 వేలు వరకు ఇంక్రిమెంట్ ఉంటుందని ప్రిన్సిపల్ తెలియజేసారు. డిప్లొమా విద్యను ఎంచుకున్న విద్యార్థులు 18 సం.ల వయస్సులోనే వారి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవచ్చని, ఉన్నత విద్య అభ్యసించాలి అనుకున్నా ఉద్యోగాలు చేస్తూనే చదువుకొనే అవకాశాలు మెండుగా వున్నాయి కాబట్టి డిప్లొమా విద్యార్థులు ఎక్కువగా ఉద్యోగాలపై దృష్టిపెట్టాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. కొలువులు సాధించిన ఎలక్ట్రికల్, మెకానికల్ విద్యార్థులను, ఈ ప్రాంగణ ఎంపికలు జరగడానికి ముఖ్య కారకులైన ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్స్ ఆఫీసర్, ఎలక్ట్రికల్ విభాగాధిపతి ఎమ్.వినయ్, విద్యార్థులను ప్రత్యేక శిక్షణను అందిచిన విభాగాధిపతులను, అధ్యాపకులను యాజమాన్య సభ్యులు చైర్మన్ డా.వల్లూరుపల్లి నాగేశ్వర రావు, సెక్రటరీ, కరెస్పాండెంట్ వల్లూరుపల్లి సత్యనారాయణ రావు, కో - సెక్రటరీ, కరెస్పాండెంట్ వల్లూరుపల్లి రామకృష్ణ, ప్రిన్సిపాల్ రాజశేఖర్ అభినందించారు.

# ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు సిద్ధం





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రా లలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులతో సిద్ధం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కృష్ణ-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పక్రియలో బాగంగా ఈనెల 27న నిర్వహించే పోలింగ్ నిర్వహణకు ఎన్నికల సామగ్రి పంపిణీకి మచిలీపట్నం నోబుల్ కాలేజ్, ఉయ్యూరు, రెవిన్యూ డివిజన్ల కార్యాలయాల పరిధిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను గురువారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ ఆర్. గంగాధర్ రావు తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ పక్రియలో కీలక ఘట్టం డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల నుండే ప్రారంభం అవుతుందన్నారు. ఇక్కడ నుండే పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను పంపిణీ చేస్తారన్నారు. ఒక్కొక్క డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లో నాలుగు కౌంటర్స్ ఏర్పాటు చేస్తారని తెలిపారు. ఈనెల 27 గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 77 పోలింగ్ కేంద్రాల్లో 63,114 మంది అర్హత కలిగిన ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారన్నారు. జిల్లాలో ఎన్నికల సామాగ్రి, బ్యాలెట్ బాక్సులు తరలించేందుకు వీలుగా 11 సెక్టార్లుగా విభజించామన్నారు. మచిలీపట్నం రెవెన్యూ డివిజన్ పరిధిలో 29 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, నోబుల్ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ నుండి ఆయా పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు,ఎన్నిక సామాగ్రి తరలించడం జరుగుతుందన్నారు. మచిలీపట్నం రెవిన్యూ డివిజన్ పరిధిలో 29 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, వీటిలో మచిలీపట్నం గూడూరులో ఏడు పోలింగ్ కేంద్రాలు, అవనిగడ్డ,నాగాయలంక కోడూరు లో ఐదు పోలింగ్ కేంద్రాలు, ఘంటసాల, చల్లపల్లి మోపిదేవిలో ఆరు పోలింగ్ కేంద్రాలు,పెడన, బంటుమిల్లి, కృత్తివెన్నులో ఐదు పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని కలెక్టర్ వివారించారు. ఉయ్యూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ,ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఏర్పాటుచేసిన 25 పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామాగ్రిని తరలించేందుకు వీలుగా ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సలను ఉంచేందుకు వీలుగా ఏర్పాటుచేసిన తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావులు పరిశీలించారు. ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో 25 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని,వీటిలో తాడిగడప మున్సిపల్ పరిధి, పెనమలూరు మండలాల్లో 11 పోలింగ్ స్టేషన్లు, కంకిపాడు ఉయ్యూరు తోట్లవల్లూరు మండలాల్లో 8 పోలింగ్ స్టేషన్లు, పామర్రు మొవ్వ పమిడిముక్కల మండలాల్లో ఆరు పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రంలో నాలుగు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేయనున్నామని కలెక్టర్ అన్నారు.పోలింగ్ సామాగ్రిని తరలించేందుకు వీలుగా సెక్టార్ రూట్ వారిగా ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేశామని కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు.జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు మాట్లాడుతూ రిసెప్షన్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిధిలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం కల్పించామని అన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు సిబ్బంది కాకుండా ఇతరులు ఎవరిని డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలలో అనుమతించేది లేదని అన్నారు. రిసెప్షన్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలనుండి పోలింగ్ స్టేషన్ కు బాలెట్ బాక్సులు, పోలింగ్ సామాగ్రి తరలించే వాహనాల ఎస్కార్ట్ గా సర్కిల్ ఇన్స్పెక్టర్, పోలీస్ కానిస్టేబుల్, నలుగురు ఏఆర్ గాడ్స్ తో బందోబస్తీ ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర తెలిపారు. కేంద్రాల పరిశీలనలో మచిలీపట్నం ఆర్డిఓ కె.స్వాతి, ఉయ్యూరు ఆర్డిఓ బి.ఎస్ హేలా షరన్,ఎన్నికల అధికారులు,సిబ్బంది ఉన్నారు.

## కేంద్ర సహాయ మంత్రికి సన్మానం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గురువారం కేంద్ర బొగ్గు గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే ఒక ప్రైవేట్ కార్యక్రమానికి మచిలీపట్నం విచ్చేసిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాల్వాతో సత్కరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్రరావు కేంద్ర మంత్రితో పాటు రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర,ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేద వ్యాస్, మాజీ టొబాకో బోర్డు చైర్మన్ ఎడ్లపాటి రఘునాథ బాబు, ధూళిపాల శ్రీరామ్ చంద్ర మూర్తి, తదితరులు ఉన్నారు

## ఆధ్యాత్మిక దంపతులకు సత్కారం



**అమరావతి మేజర్ న్యూస్ :** పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఆదర్శ దంపతులు మాడభూషి రంగరాజన్, ఆండాళ్ లక్ష్మీ లావణ్య దంపతులు గురువారం నిజాంపేట్‌లోని శ్రీ భ్రమరాంభా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆల యంలో, శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయంలో పూజలు నిర్వ హించారు. ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు, ఆలయాల అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శర్మ, రాజేశ్వర్ వారికి ఆశీర్వచనం అందచేశారు. వారి వివాహ వార్షికోత్సవము సందర్భంగా వారికి శాలువా కప్పి ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు వారిని ఘనంగా సత్కరించారు.

## రైతు బజార్ ఎస్టేట్ అధికారులపై ఏడీ ఆగ్రహం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బందరు రైతు బజారును తనిఖీ చేసిన మార్కెటింగ్ ఏడి నిత్యానందం గురువారం ఉదయం బందరు రైతు బజారు ను తనిఖీ చేసి రైతు బజార్ లో దుకాణాల్లో కాటాలు సక్రమంగా ఉన్నాయా లేవా అని పరిశీలించారు. రైతు బజార్లో నడవడానికి కూడా లేకుండా అస్తవ్యస్తంగా రోడ్డుపైనే పోసి దుకాణాలు నిర్వహిస్తున్న తీరు పట్ల రైతు బజార్ ఎస్టేట్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన మార్కెటింగ్ ఏడి నిత్యానందం

## ఫిబ్రవరి 22న కేర్ టు యాక్షన్ మెగా వైద్యశిబిరం

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 22వ తేదీన శనివారం గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్‌లో కేర్ టు యాక్షన్ సంస్థ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నారని క్లబ్ అధ్యక్షురాలు ఎన్.శశికళ తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 1 గంట వరకు సుధా ఫర్టిలిటీ హాస్పిటల్ విజయవాడ బృందం వైద్యసేవలు అందిస్తారు. ఈ శిబిరంలో గైనాకలాజిస్ట్, చిల్డ్రన్ స్పెషలిస్ట్, ఆర్థోపెడిక్, జనరల్ ఫిజిషియన్, షుగర్ స్పెషలిస్ట్ పరీక్షలు నిర్వహించి ఉచితముగా మందులు పంపిణీ చేస్తరని, గుడ్లవల్లేరు పరిసర ప్రజలు ఈ అవకాశమును వినియోగించు కొనగలరని ఎన్. శశికళ కోరారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999